## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



తెలంగాణ - శ్రీ ప్రస్థానం



Call : 8522022029, 9491628386



కర్నూలు సంపుటి : 03 సంచిక : 344 గురువారం 14-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00


# దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం



న్యూఢిల్లీ,మార్చి13 : దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శించారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. బుధవారం రూ.1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి. భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు మాత్రమే వీటిని తయారుచేస్తున్నాయి.

**సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఏర్పాటులో జాప్యం**

**రానున్న రోజుల్లో అగ్రగామిగా నిలవనున్న భారత్**

**సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ శంకుస్థాపన**

21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ చిప్ లేని గ్యా÷-జడెట్స్‌ను ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచేందుకు ఇవి ఎంతో దోహదం చేశాయన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల ద్వారా దేశ యువత అధికంగా లబ్ది పొందుతారని తెలిపారు. ఏఐ మిషన్‌లో భాగంగా సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ పనిచేస్తోందని, సాంకేతిక అభివృద్ధితోపాటు దాన్ని అమలుచేయడంపైనా కేంద్రం దృష్టి సారించిందన్నారు. 2029 కల్లా ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు తయారుచేస్తున్న తొలి ఐదు దేశాల్లో భారత్ ఉంటుందని కేంద్ర టెలికాం, ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. గుజరాత్‌లోని ధోలేలో జరిగిన సెమీకండక్టర్ ఎ÷-లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 కల్లా తొలి దేశీయ చిప్ టాటా ఎలక్ట్రానిక్స్ ఎలాంట్ నుంచి ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. ఈ ప్లాంట్ ద్వారా 27 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు.

# కెసిఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

**అవినీతి అన్నారం,సుందిల్లకు కూడా పాకింది**

**వెన్నముకలాంటి మేడిగడ్డ కుంగితే పన్నుతో పోలికా**

**సమస్యను చిన్నదిగా చేయడం దుర్మార్గం**

**కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి**

హైదరాబాద్,మార్చి13: ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరా నికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక



అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావు లు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచి వారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోది స్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజ సం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మానిఫె స్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళ నకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. అహం కారానికి మూర్ఖత్వా నికి నిదర్శనం అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ తర్వాత అన్నారం బ్యారేజీ, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదు. ఆ జబ్బు అన్నా రం సుందిళ్ళకు కూడా పాకింది. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరి ంచారు. కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వా నికి నిదర్శ నం' అని పొంగులేటి విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందు కు వచ్చి మాట్లాడుతారంట భూమి ఆకాశం ఉన్నన్నిరోజులు బీఆర్ఎస్ ఉంటుం దన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. చేసిన భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏమైందో అందరికీ తెలు సని, సృష్టిస్తా అని చెప్పిన వ్యక్తి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో పోటీ చేయలేక చేతులెత్తేయగా, ఉన్న రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ కుర్చీ మడత పెట్టారని, రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

# కెసిఆర్ పాలనలో దక్షిణ తెలంగాణ ఎడారి

**మిషన్ భగీరథ పేరుచెప్పి ప్రజలకు మోసం**

**డిండి, ఎస్ఎల్ బీసీ పూర్తి చేస్తే నీటి సమస్య ఉండేది కాదు**

**నల్లగొండ పర్యటనలో కెసిఆర్ తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి**

నల్గొండ,మార్చి13 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని... ఊళ్లకు పోతే నీళ్ల సమస్యలతో కళ్ళలో నీళ్లు వస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంచినీటి సమస్యను తీర్చకుండానే మిషన్ భగీరథ పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. డబ్బుల ఆశతో



కేసీఆర్ అల్లుడు, కొడుకులు... హైదరాబాద్‌లో టానిక్ షాపులు, ఢిల్లీలో మందు షాపులు, కాళేశ్వరం పేరుతో దోపిడీ చేసి దక్షిణ తెలంగాణను నాశనం చేశారని విమర్శించారు. అందుకే రిజల్ట్ వచ్చిన రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి దేవుడు శిక్ష వేశారన్నారు. డిండి, ఎస్ఎల్ బీసీ పూర్తి చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. రోజుకు నలుగురు పార్టీ మారుతుంటే బీఆర్ఎస్ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న మొదటి హామీనే అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ మొదటి ఐదేళ్లలో మహిళా మంత్రి లేని రాష్ట్రం కాబట్టే వారి ఉసురు తగిలి కరువు వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. చచ్చిన పాము లాంటింది బీఆర్ఎస్ పార్టీ.... ఎంపీ ఎన్నికల్లో ఈసారి ఒక్క సీటూ రాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కెసిఆర్ నిర్ణయాలతో దక్షిణ తెలంగాణ సర్వనాశనం అయ్యిందన్నారు. నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యలపై రివ్యూ నిర్వహించారు. పానగల్ లోని తాగునీటి శుద్ధ కర్మాగారాన్ని పరిశీలించిన కోమటిరెడ్డి అధికారులకు సూచనలు జారీ చేశారు. ఏఊరికి వెళ్లినా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. మిషన్ భగీరథతో నీళ్లిచ్చామని చెప్పడం అబద్ధమన్నారు. డిండి, ఎస్ఎబిసి పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేద కాదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రతి రోజు నలుగురు నేతలు పార్టీ మారుతున్నారని..తర్వలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు . అన్నివర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనేనన్నారు.

# హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు



సిద్దిపేట,మార్చి13: హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు కేటాయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. 90 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్తున్న ప్రభుత్వం తమది అని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులను అడిగి వారి సమస్యలను పొన్నం అడిగి తెలుసుకోవడం జరిగింది.

**గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తాం**

**హుస్నాబాద్ పర్యటనలో మంత్రి పొన్నం వెల్లడి**



తమకు కాంపౌండ్ వాల్ తో పాటు, త్రాగునీరు, వీధి దీపాలు సమస్యలను ఉన్నాయని మంత్రి దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని అడిగారు. రేపే కాలేజీని డిగ్రీ కాలేజీ నూతన భవనం లోకి షిఫ్ట్ చేయాలని అధికారులకు, ప్రిన్సిపల్ కి ఆదేశాలు జారీ చేశారు. నూతన భవనంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అనివేటి మండపం శంఖుస్థాపన చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ప్రాంగణంలో అనివేటి మండపం శంఖుస్థాపన శిలన్యాస భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని మంత్రి సందర్శించారు. విద్యార్థినులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్‌తో పాటు, వాటర్ ఫెసిలిటీ, స్ట్రీట్ లైట్స్ సమస్యలను మంత్రి దృష్టికి విద్యార్థినులు తీసుకెళ్లారు.

# ఈ సంస్థలకు సీఈవోలు మన తెలుగువారే..

# ఐటీ రంగంపైనే కేంద్రం ప్రత్యేక దృష్టి: కిషన్ రెడ్డి

హైదరాబాద్ ,సికింద్రాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఔఎఇఒమి) సెంటర్ ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మన ప్రాంతంలో ప్రారంభం కానుండటం.. ఈ విద్యాసంవత్సరం నుంచే శిక్షణాతరగతులు ప్రారంభం కానుండటం.. చాలా



సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగం నడుస్తోందని, ఇందులో.. భారతదేశం రానున్న రోజుల్లో పూర్తిగా తన పట్టును పెంచుకుంటోందన్నారు. మన తెలుగు యువత అమెరికా, బ్రిటన్, యూరోపియన్ దేశాల్లో ఎలక్ట్రానిక్స్, ఐటీ రంగంలో సత్తాచాటుతున్నారని, ఇవాళ అంతర్జాతీయంగా ఏ పెద్ద కంపెనీ సీఈవో అయినా.. మనదేశానికి చెందినవారో.. మన భారత సంతతికి చెందినవారే ఉంటున్నారని మంత్రి గుర్తు చేశారు. ఈ రంగంలో మరింత ముందడుగు వేసేందుకు.. ప్రపంచ స్థాయిలో.. మన యువతను తీర్చదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ముందుకెళ్లేందుకు.. అవసరమైన రీతిలో యువతకు శిక్షణ, నైపుణ్యత అందించే లక్ష్యంతో ఈ నీలిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.సికింద్రాబాద్, తిరుపతిల్లో ఔఎఇఒమి సెంటర్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం లభించిన నెల రోజులలోపే ప్రారంభించామని, యువత సాధికారత దిశగా మా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ఒక నిదర్శనమన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన ఈ నీలిట్ సంస్థ.. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇతర అనుబంధ కోర్సులలో మెరుగైన శిక్షణను అందిస్తుంది. ఆయా రంగాలలో ఉపాధిని అన్వేషించే విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందించి ఆయా కంపెనీలకు కావలసిన మానవ వనరులను అందుబాటులో ఉంచటంలో ఎన్ఐఈఎల్ఐటీ కీలకపాత్రను పోషిస్తుందన్నారు. ఐటీ

# కేంద్రం లేఖలకు కెసిఆర్ ఎందుకు స్పందించలేదు: బండి

కరీంనగర్: కేంద్రం నిధులు ఇచ్చినా? బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మ్యాచింగ్ గ్రాంట్ ఎందుకు ఇవ్వలేదని బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్‌లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం నిధులను

కెసిఆర్ ఇతర కార్యక్రమాలకు మళ్లించారని, నిధుల మళ్లింపుపై గతంలో కేంద్రం లేఖలు రాసిందని, కేంద్రం రాసిన లేఖలకు అప్పటి ప్రభుత్వం ఎందుకు బదులివ్వలేదని బండి సంజయ్ నిలదీశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని బిజెపి అని తెలియజేశారు. కేంద్రం మూడు సార్లు లేఖలు రాసినా కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని అడిగారు.

# బలపరీక్షలో నెగ్గిన హర్యానా కొత్త సీఎం

చండీగఢ్: హర్యానా కొత్త సీఎం నాయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన బల పరీక్షలో విజయం సాధించారు. మూజువాణీ ఓటు ద్వారా విశ్వాస పరీక్షలో నెగ్గారు.బీజేపీ ప్రభుత్వానికి అయిదుగురు జేజేపీ ఎమ్మెల్యేలు, ఆరుగురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. ఇక 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో 41 మంది బీజేపీ సభ్యులున్నారు. జేజేపీకి 10 మంది, కాంగ్రెస్‌కు 30 మంది, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌కు ఒక ఎమ్మెల్యే, హరియాణా లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే, ఏడుగురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు ఉన్నారు.కాగా మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో అనూహ్యంగా.. సైనీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వానికి 48 మంది ఎమ్మెల్యేల మద్దతుందని, బలనిరూపణకు బుధవారం అసెంబ్లీ ప్రత్యేక సెషన్ నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ నూతన సీఎం సైనా గవర్నర్ బండారు దత్తాత్రేయకు లేఖ రాశారు.హరియాణాలో గడిచిన 48 గంటల్లో రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి బీజేపీ సీనియర్ నేత మనోహర్‌లాల్ ఖట్టర్, మంత్రి వర్గం మొత్తం రాజీనామా చేయడం మొదలు ఓబీసీ నేత నాయబ్ సైనీ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయుడందాకా మంగళవారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీట్ల సర్దుబాటు విషయంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో దుష్యంత్ చౌతాలా సారథ్యంలోని జననాయక్ జనతా పార్టీ(జేజేపీ)తో విభేదాలు ముదరడంతో ఖట్టర్ సీఎం పదవిని వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఖట్టర్‌ను లోక్‌సభ ఎన్నికల్లో బరిలో నిలిపేందుకే బీజేపీ ఆయనను సీఎం పీఠం నుంచి దింపేసిందని మరో వాదన వినిపిస్తోంది.



# శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

## కలవరపెడుతున్న ఎర్ర సముద్రం

ప్రపంచ నౌకా వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం సాగించే వాణిజ్య నౌకలపై హూతీ తిరుగుబాటుదారుల దాడులు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా.. యుద్ధానికి దిగింది. యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపించింది. సుదీర్ఘ విరామం తరువాత అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి దిగడం, అది కూడా మధ్య తూర్పు దేశంపై కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్రిటన్ సహా వివిధ దేశాల సహకారంతో ఈ దాడులకు పూనుకుంది అమెరికా. బ్రిటన్, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, నెదర్లాండ్స్ దేశాలు.. ఈ దాడుల్లో అమెరికా సైన్యానికి తమవంతు సహాయ, సహకారాలను అందించాయి. త్వరలో భారత్ కూడా తన నిర్ణయాన్ని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడినట్టయింది. ఈ దేశంలోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై వైమానిక దాడులను ప్రారంభించినట్లు ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తోన్న హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. కొద్ది రోజులుగా ఆసియా సహా పలు పాశ్చాత్య దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్నారు యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారులు. యెమెన్‌కు ఆనుకుని ఉన్న ఎర్ర సముద్రంపై పట్టును సాధించారు. ఈ మార్గంలో తిరుగాడే నౌకలను తమ ఆధీనంలో తెచ్చుకుంటోన్నారు. సిబ్బందిని అపహరిస్తోన్నారు. ఇటీవలే భారత్‌కు చెందిన నౌకను కూడా హౌతీ రెబెల్స్ స్వాధీన పర్చుకున్న విషయం తెలిసిందే. ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక మాంద్యానికి తోడు సరకుల రవాణా వ్యవస్థను హూతీలు దెబ్బ తీయడం వల్ల ద్రవ్యోల్బణం మరింతగా విజృంభిస్తుందని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సంక్షుభిత గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి ప్రతీకారంగా ఎర్ర సముద్రంలో దాడులు చేస్తున్నామని హూతీలు ప్రకటించారు. హూతీలను నిరోధించి ఎర్ర సముద్రం ద్వారా నౌకా రవాణాను సురక్షితం చేయడానికి అమెరికా, యుకె మిలిటరీ దాడులను ఉధృతం చేసినా హూతీలు వెనక్కి తగ్గడం లేదు. ఎర్ర సముద్ర నౌకలపై దీర్ఘ కాల దాడుల ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయిల్, గ్యాస్, బియ్యం, గోధుమలు వంటి నిత్యావసరాల ధరలు మరింతగా పెరిగి పేద దేశాల్లో ఆకలి చావులు కూడా సంభవిస్తాయని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయినా పెద్దన్నలా వ్యవహరించే అగ్ర రాజ్యాలు గాజా సంక్షోభాన్ని పరిష్కరించడానికి బదులు హూతీలపై దాడులు చేయడం అగ్నికి ఆజ్యం పోయడమేనని వారు అంచనా వేస్తున్నారు. హూతీల దాడుల ఫలితం ప్రస్తుతం కొన్ని దేశాలకే పరిమితమైనా ముమ్మందు భారత్‌తో సహా అన్ని దేశాలు పెరిగే ధరలతో సతమతంకాక తప్పదని ఆర్థికవేత్తలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా పెద్ద దేశాల పాలకులు మేల్కోవడం లేదు. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రంలో ఇప్పటి దాకా 40 వాణిజ్య నౌకలపై దాడులు జరిగాయి. ఉద్యోగాలు చేయడమంటే ప్రాణాలతో చెలగాటమేనని నౌకల సిబ్బంది చెబుతున్నారు. నౌకల యజమానులు కూడా పెరిగిన కార్గో బీమా రేట్లతో ఎర్ర సముద్రం పేరు చెబితేనే వణికిపోతున్నారు. యూరపు, ఆసియా, ఆస్ట్రేలియాల మధ్య సూయజ్ కెనాల్, ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం దగ్గరి దారి అని ప్రపంచానికి తెలుసు. ఇలా కాకుండా మరో రూటులో ప్రయాణం మరింతగా ఖర్చులు పెంచుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 15 శాతం నౌకాయానం ఎర్ర సముద్రం ద్వారానే జరుగుతుందంటే ఈ దారి ప్రాముఖ్యత ఏమిటో అర్థమవుతుంది. గడిచిన రెండు రోజులుగా హూతీ తిరుగుబాటుదారులు అమెరికా యుద్ధ నౌకలపై క్షిపణులు, డ్రోన్ల సాయంతో చేస్తున్న దాడులకు అమెరికా దళాలు ఎదురు దాడి చేసి డ్రోన్లను, క్షిపణులను ధ్వంసం చేశాయి. ఎంఎస్‌సి స్కై అనే వాణిజ్య నౌకపై కూడా హూతీలు భీకర దాడులు చేయడంతో సముద్రం మరింతగా ఎరుపెక్కింది. ఆ నౌక సిబ్బంది సాయం కోరడంతో భారత నౌకాదళానికి చెందిన ఐఎన్‌ఎస్ కోల్‌కతా ఎర్ర సముద్రానికి యుద్ధ ప్రాతిపదికగా చేరుకొని నౌకలోని 23మంది సిబ్బందిని కాపాడారు. ఇలాంటి సంఘటనలు అక్కడ నిత్యకృత్యంగా మారాయి. హూతీల దాడుల కారణమో మరేమిటో తెలియదు గాని ఎర్ర సముద్రం అడుగున నిర్మించిన మూడు డేటా కేబుల్స్ తెగిపోయి అంతర్జాతీయంగా 25శాతం డేటా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు టెలికం సంస్థలు ప్రకటించాయి. ప్రపంచంలోని దిగ్గజ సంస్థలైన అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి కంపెనీలు లక్షల కోట్లతో ఈ కేబుల్స్‌ను నిర్మించాయి. ప్రపంచ కమ్యూనికేషన్‌కు కీలకమైన ఇంటర్‌నెట్‌కు ఈ కేబుల్సే కీలకం. ఇటీవలి కాలంలో ఇంటర్‌నెట్ అంతరాయాలకు కేబుల్స్ తెగిపోవడం కూడా ఒక కారణంగా టెలికాం సంస్థలు చెబుతున్నాయి. హూతీల దాడుల ప్రభావం ఇలా బహుముఖంగా వుండడం కూడా ప్రపంచాన్ని కలవరపరిచే అంశంగా చెప్పవచ్చు. ఇప్పటికే హూతీల దాడుల వల్ల ఒక ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం దెబ్బ తిన్నదని అంచనా. దాడుల భయంతో కార్గో ఇన్సూరెన్స్‌ను కూడా కంపెనీలు 0.6 నుంచి 2 శాతానికి పెంచాయి. దీనివల్ల షిప్పింగ్ ఛార్జీలు కూడా 100 నుంచి 150 శాతం పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల వ్యయం పెరగడంతో అనేక దేశాల్లో నిత్యావసర వస్తువులతో పాటు వివిధ రంగాల వినియోగ వస్తువులు కూడా పెరుగుతున్నాయి. ఆర్థిక మాంద్యంతో ఉపాధి పోవడం, సరకుల ధరలు పెరగడంతో అన్ని వర్గాలకు జీవన వ్యయం భారంగా మారుతున్నది. యుద్ధాలను నివారించే ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలు ఎర్ర సముద్రం సంక్షోభానికి తాత్కాలిక పరిష్కారాలు కనుగొనే బదులు అసలు మూలాన్ని గుర్తించి ఆ దిశగా శాశ్వత పరిష్కార ఆలోచించకుంటే అన్ని దేశాలకు ముమ్మందు ఆర్థిక గండాలే.

# ధర్నా చౌక్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సీ.పీ





నిజామాబాద్, మార్చి 13 : జిల్లా కేంద్రంలో నూతనంగా కేటాయించిన ధర్నా చౌక్ స్థలాన్ని బుధవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సందర్శించారు. ప్రజా సంఘాలు, వివిధ పక్షాల వారు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు తెలిపేందుకు వీలుగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదురుగా సుమారు వేయి చదరపు గజాల స్థలాన్ని జిల్లా యంత్రాంగం ధర్నా చౌక్ కోసం కేటాయించింది. ఈ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాల వారు తమ నిరసన తెలియజేసేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఓల్డ్ కలెక్టరేట్ ఎదుట వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ కొత్తగా ధర్నా చౌక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరసనలు తెలియజేయాలనుకునే వారు ముందస్తుగా పోలీస్ శాఖ ద్వారా అనుమతి తీసుకుని కొత్తగా ఏర్పాటు చేసిన ధర్నా చౌక్ ప్రాంతంలో నిరసన చేపట్టాలని సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద, పాత కలెక్టరేట్ ప్రధాన రహదారికి ఆనుకుని నిరసనలు నిర్వహిస్తుండడం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొత్తగా ధర్నా చౌక్ కోసం స్థలాన్ని కేటాయించామన్నారు. ఇక నుండి నిరసనలు తెలిపే వారు ముందుగా పోలీసు శాఖ నుండి అనుమతి తీసుకుని కొత్తగా కేటాయించిన ధర్నా చౌక్ స్థలంలో నిరసనలు తెలపాలని సూచించారు. కొత్త ధర్నా చౌక్ ప్రదేశంలో నిరసనలు తెలిపే వారి కోసం అవసరమైన సదుపాయాలు కూడా కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, ముందస్తు అనుమతితో కొత్తగా ఏర్పాటు చేసిన ధర్నా చౌక్ ప్రదేశంలోనే నిరసనలు తెలుపాల్సి ఉంటుందని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా నిరసనలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఈ తరహా ఉల్లంఘనలకు సంబంధించి మూడు కేసులు నమోదయ్యాయని తెలిపారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, సౌత్ తహశీల్దార్ బాలరాజు తదితరులు ఉన్నారు.

# జ్యూడిషియల్ విచారణతో కెసిఆర్ పరేషాన్

**ఏం మాట్లాడాలో తెలియడం లేదు**
**మూడు పిల్లర్లు కుంగితే డ్యామ్ ఉంటుందా**
**మిషన్ భగీరథ ఓ ఫెయిల్యూర్ స్టోరీ**
**కెసిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



హైదరాబాద్,మార్చి13: కాళేశ్వరం, యాదాద్రి పవర్ ప్రాజెక్టుపై పవర్ కొనుగోలుపై జ్యూడిషరీ ఎంక్వయిరీ వేయడంతో కేసీఆర్ పరేషాన్లో పడ్డారని కాంగ్రెస్ ఎమెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మూడు పిల్లర్లు దెబ్బతింటే అయిపోయిందా అని కేసీఆర్ అంటుండు అని.. గుండె పోయిన తర్వాత మనిషి బతుకుతాడా ? అని ప్రశ్నించారు. సభకు రాకుండా టీవీ ముందుకు వస్తా అంటుండు. నిన్ను ఎవరైనా అవుతున్నారా? బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లడుతుండో ఆయనకే తెలియాలని ఎమెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగు నీరు అందకపోవడానికి కేసీఆరే కారణమని అన్నారు. కరువుకు కేసీఆరే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ ప్రాజెక్టని అన్నారు. కమిషన్ల కక్కుర్తితోనే మిషన్ భగీరథ ప్రాజెక్టు తీసుకొచ్చారని ఆరోపించారు. ఆ సలహా ఇచ్చిన అధికారిని ఉరి తీయాలని తాను సభలోనే చెప్పాన న్నారు. పంటలు తడి ఆరకుండా చూడాలన్నారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ప్రభుత్వమైన ఏర్పడిన 100 రోజుల్లో హామీలను అమలు చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ 10 ఏళ్లల్లో చెయ్యలేనివి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో చేసి చూపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీ కూడా కనుమరుగవుతుందు. భాష గురించి కేసీఆరే మాట్లాడాలి. బీఆర్ఎస్ నేతలకు ఇన్ని రోజులు కేసీఆర్ మాట్లాడితే వినసొంపుగా ఉంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే సీసం పోసినట్లు ఉందా? మా పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఢిల్లీ లో ఉంది. సమావేశాలకు వెల్లాల్సిన అవసరం మాకు ఉంటుంది. మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ ఎందుకు వస్తున్నారుని జీవన్ రెడ్డి నిలదీశారు.

# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

**900 పాయింట్ల నష్టంతో ముగిసిన సెన్సెక్స్**
**దాదాపు రూ.13 లక్షల కోట్లు ఆవిరి**

ముంబయి,మార్చి13 (: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ కుదుపునకు లోనయ్యాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్లకు పైగా నష్టపోయి చివరికి 900 పాయింట్ల నష్టంతో ముగిసింది. నిఫ్టీ 22 వేల దిగువకు చేరింది. ముఖ్యంగా రిలయన్స్, ఎన్టీపీసీ, ఎల్‌అండ్‌టీ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెబీ చీఫ్ వ్యాఖ్యల నేపథ్యంలో స్మాల్, మిడ్ క్యాప్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 5 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 4 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈలో మదుపరుల సంపదగా పరిగణించే నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ. 13 లక్షల కోట్లు ఆవిరైంది. వాటి మార్కెట్ విలువ రూ. 372 లక్షల కోట్లకు చేరింది. గత నెలలో దేశంలో వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం రేట్ స్వల్పంగా తగ్గడంతోపాటు.. అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న పరిస్థితులే దేశీయ స్టాక్ మార్కెట్ల పతనానికి కారణంగా తెలుస్తోంది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. 11 గంటల తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 72,515.71 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 906.07 పాయింట్ల నష్టంతో 72,761.89 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 338 పాయింట్లు నష్టంతో 21, 997.70 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.85గా ఉంది. సెన్సెక్స్ 30లో ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా, నెస్లే ఇండియా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.98 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,163 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. స్టాక్ మార్కెట్లో పలు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని, అవి ఏమాత్రం సహేతుకంగా కనిపించడం లేదని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ ఇటీవల పేర్కొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో అక్షర ప్లానెట్ స్కూల్లో ద్వితీయ వార్షికోత్సవం, అన్యువల్ డే ప్రోగ్రాం?

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి..!?**
**మంచి విద్య బోధన అందించాలి..!**

నర్సాపూర్ ప్రతినిధి (శ్రీ ప్రస్థానం న్యూస్)నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలో గల అక్షర ప్లానెట్ స్కూల్లో ద్వితీయ వార్షికోత్సవం, అన్యువల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాటి సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో అక్షరా ప్లానెట్ స్కూల్ స్థాపించిన రెండు సంవత్సరాల్లోనే మంచి అభివృద్ధి డెవలప్మెంట్ కనబడుతుందని, అదే విధ౦గా విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా విద్య బోధన చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి తో పాటు పట్టణ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్, నయీముద్దీన్, సత్యం గౌడ్, వెంకటేష్, జగదీష్ బాలరాజ్, జ్ఞానేశ్వర్, సుధాకర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు,అక్షర ప్లానెట్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాశి, చైర్మన్ అశోక్, సందీప్, రామ్మోహన్, వెంకటరెడ్డి,స్కూల్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



# చైతన్య విద్యాలయం పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్రలో చిన్నారులు

నర్సాపూర్ ప్రతినిధి (శ్రీ ప్రస్థానం)మెదక్ జిల్లా మండల కేంద్రం కౌడిపల్లి లోని చైతన్య విద్యాలయంలో ఐదవ తరగతి చదువుతున్న చిన్నారులు ఉపాధ్యాయుల పాత్రలో అవతరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ సర్వాయిపల్లి రాధా కృష్ణ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం కానీ ఐదవ తరగతి విద్యార్థులు పై తరగతికి వెళ్లే సమయం అయినందున మార్చి 13వ తారీకు నాడు చిన్నారుల ఆనందం కొరకు ఉపాధ్యాయ దినోత్సవం జరిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం కరుణాకర్, పద్మ, శారద, భార్గవి, ఆశాబి తదితరులు పాల్గొన్నారు.



# అల్వాల్ నూతన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం యూనియన్ నాయకులు..

**అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ సబ్ ఇన్స్పెక్టర్ బేతప్ప, మహేష్, శంకర్ గౌడ్, శుభాకాంక్షలు తెలిపారు.**





శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ సబ్ ఇన్స్పెక్టర్ బేతప్ప, మహేష్, శంకర్ గౌడ్, అల్వాల్ నూతన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం యూనియన్ నాయకులు. నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ సబ్ ఇన్స్పెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వాసు, ప్రధాన కార్యదర్శి రఘురాజు, కోశాధికారి రవి గౌడ్ సభ్యులు సలహాదారులు అంతోనీ సుందర్ రాజన్. ఉదయశ్రీ నాగరాజు సిద్దు తదితరులు జర్నలిస్టుల కమిటీ సభ్యులము మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా.

**జర్నలిస్టు యూనియన్ వారిని అభినందించి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి..**



శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన అల్వాల్ నూతన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం యూనియన్ నాయకులు. నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వాసు, ప్రధాన కార్యదర్శి రఘురాజు, కోశాధికారి రవి గౌడ్ సభ్యులు సలహాదారులు అంతోనీ సుందర్ రాజన్. ఉదయశ్రీ నాగరాజు సింధు తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన. అల్వాల్ నూతన ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం యూనియన్ నాయకులు..





శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన అల్వాల్ నూతన ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం యూనియన్ నాయకులు. నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వాసు, ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రఘురాజు, కోశాధికారి రవి గౌడ్ సభ్యులు సలహాదారులు అంటోనీ సుందర్ రాజన్ ఉదయశ్రీ నాగరాజు సింధు తదితరులు పాల్గొన్నారు.






# ధనుష్ టార్గెట్ అదేనా.. కుబేర సూపర్ స్కెచ్..!

బెస్ట్ యాక్టర్ గా రెండు సార్లు నేషనల్ అవార్డు అందుకున్న ధనుష్ మరోసారి దానికి గురి పెట్టాడా అంటే అవుననే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. ఇండియన్ హీరోల్లో ఏ హీరోకి లేని ఒక సెపరేట్ క్వాలిటీ ధనుష్ లో ఉంటుంది. ఇమేజ్ చట్రంలో ఇరుక్కుని ఈ హీరో ఇలాంటి సినిమాలే చేస్తాడు.. ఈ హీరో ఇలాంటి పాత్రలకే సూట్ అవుతాడు లాంటివి ధనుష్ విషయంలో ఉండవు. కథ బాగుందా క్యారెక్టర్ ఎక్కిందా అంతే ధనుష్ అందులో పరకాయ ప్రవేశం చేస్తాడు. డైరెక్టర్ రాసుకున్న పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసే నటుల్లో ధనుష్ ఒకరు. అందుకే అతను హీరోగా కన్నా నటుడిగా అందరు గుర్తిస్తారు. కోలీవుడ్ లో తనదైన సినిమాలు చేస్తూ కమర్షియల్ రికార్డులనే కాదు అవార్డులు రివార్డులు అందుకుంటున్నాడు ధనుష్. ఈ విలక్షణ నటుడు చేసిన ఆడుకలం సినిమా 2011లో రిలీజైంది.



ఆ సినిమాలో అతని నటనకు నేషనల్ అవార్డు వచ్చింది. 2019 లో అసురన్ సినిమాతో మరోసారి జాతీయ ఉత్తమ నటుడిగా ధనుష్ నేషనల్ అవార్డు అందుకున్నాడు. ఇక ఇప్పుడు మరోసారి శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో వస్తున్న కుబేర సినిమాతో నేషనల్ అవార్డ్ మీద గురి పెట్టాడు ధనుష్. ఫస్ట్ లుక్ తోనే ధనుష్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేశాడు. శేఖర్ కమ్ముల ఒక గొప్ప కథనే చెప్పబోతున్నాడని ఫస్ట్ లుక్ చూస్తేనే అర్థమవుతుంది. ధనుష్ కి ఇలాంటి ఛాలెంజింగ్ రోల్స్ చేయడం చాలా ఇష్టం. అందుకే ఫస్ట్ లుక్ చూడగానే వావ్ అనేశారు ఆడియన్స్. కుబేర సినిమాలో ధనుష్ మరోసారి తన నట విశ్వరూపం చూపించబోతున్నాడని తెలుస్తుంది. అదే నిజమైతే ఈసారి కూడా ధనుష్ చెంతకు నేషనల్ అవార్డ్ వచ్చి చేరుతుందని చెప్పొచ్చు. నటుడిగా తన మీద ఆడియన్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పుడు డిజప్పాయింట్ చేయని ధనుష్ సినిమా సినిమాకు ఛాలెంజింగ్ రోల్స్ తో సత్తా చాటాలని ఫిక్స్ అయ్యాడు. ధనుష్ ప్రస్తుతం కుబేర సినిమాతో పాటుగా రాయన్ సినిమా కూడా చేస్తున్నాడు. రాయన్ సినిమా ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కుబేర సినిమాలో కింగ్ నాగార్జున, రష్మిక కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల తన కెరీర్ లో భారీగా చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మరి సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.




# అనుష్క ట్రాక్ ఎక్కితే వాళ్ల పరిస్థితి ఏంటి..?



అటు అందంలోనూ అభినయంలోనూ తనకు తానే సాటి అని ప్రూవ్ చేసుకున్న హీరోయిన్ బెంగళూరు భామ అనుష్క శెట్టి. 2005 లో సూపర్ సినిమాతో తెరంగేట్రం చేసిన స్వీటీ ఇప్పటికీ తన క్రేజ్ కొనసాగిస్తుంది. కథానాయికగా ఎలాంటి ప్రయోగానికైనా తాను సిద్ధం అనే వారిలో అనుష్క ఒకరు. అందుకే ఓ పక్క కమర్షియల్ సినిమాలు చేస్తూనే మరో పక్క ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు ఆమె కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఈ క్రమంలోనే 2015 లో సైజ్ జీరో కోసం అనుష్క బరువు పెరిగింది. సినిమా కోసం రిస్క్ తీసుకుని మరి లావైన అనుష్క ఆ సైజ్ తగ్గించుకునేందుకు చాలా కష్టపడింది. సైజ్ జీతో తర్వాత అనుష్క వరుస సినిమాలు చేయకపోవడానికి కారణం ఆమె లుక్సే అని చెప్పొచ్చు. అయినా కూడా ఆ తర్వాత ఓం నమో వెంకటేశాయ, బాహుబలి 2, భాగమతి సినిమాల్లో నటించింది అమ్మడు. 2019 లో వచ్చిన సైరా నరసింహా రెడ్డిలో కూడా క్యామియో రోల్ చేసి మెప్పించింది అనుష్క. 2020 లో నిశ్శబ్ధం సినిమా చేసిన అమ్మడు ఆ తర్వాత 3 ఏళ్లు కెరీర్ గ్యాప్ తీసుకుంది. లాస్ట్ ఇయర్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం మలయాళంలో కథనార్ సినిమాలో నటిస్తుంది అనుష్క. 19 ఏళ్ల కెరీర్ లో అనుష్క చేస్తున్న మొదటి మలయాళ సినిమా ఇదే అవ్వడం విశేషం. అయితే అనుష్క తిరిగి ఫాం లోకి వచ్చేందుకు సీరియస్ గానే ప్రయత్నాలు చేస్తుంది. అందం అభినయం రెండిటిలో అదరగొట్టే అనుష్క వరుస సినిమాలు చేస్తే మిగతా హీరోయిన్స్ కు చెక్ పెట్టినట్టే అని చెప్పొచ్చు. యువ హీరోయిన్స్, స్టార్ హీరోయిన్స్ వీళ్లంతా కూడా అనుష్క ట్రాక్ ఎక్కితే సైడ్ అవ్వాల్సిందే. అనుష్క కెరీర్ గ్యాప్ వల్ల చాలామంది హీరోయిన్స్ కు మంచి అవకాశాలు దొరికాయి. మళ్లీ అనుష్క తిరిగి ఫాం లోకి వస్తే అందరిని పక్కకు నెట్టి మళ్లీ టాప్ ప్లేస్ ని సంపాదిస్తుందని చెప్పొచ్చు.

# రాజమౌళికి.. ఆ యాక్టర్లపై అసూయేనా..?

మలయాళం సూపర్ హిట్ మూవీ ప్రేమలు.. ఇటీవల తెలుగులో రిలీజైన విషయం తెలిసిందే. రాజమౌళి కుమారుడు కార్తికేయ.. ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లోకి తీసుకొచ్చారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ ఈవెంట్ హైదరాబాద్ లో జరిగింది. ఈ వేడుకక రాజమౌళి, కీరవాణి, అనిల్ రావిపూడి, అనుదీప్ సహా పలువురు అతిథులుగా విచ్చేశారు. ప్రేమలు మూవీ టీం కూడా వచ్చింది. ఇక యాంకర్ సుమ.. ఈ వేడుకలో అటు తెలుగులో ఇటు మలయాళంలో మాట్లాడుతూ అదరగొట్టేసింది. ప్రేమలు నటీనటులతో మలయాళంలో ముచ్చటించింది. ఇక రాజమౌళి వేడుకనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రేమలు హీరోయిన్ మమితను ప్రశంసించారు జక్కన్న. గీతాంజలి ఫేం గిరిజ, సాయిపల్లవిలా మమిత కూడా యూత్ కు హార్ట్ త్రోబ్ అవుతుందని అన్నారు. అసూయ, బాధతో అంగీకరించాల్సిన విషయం ఏంటంటే.. మలయాళీ నటులంతా చక్కగా నటిస్తారని చెప్పారు. మాలీవుడ్ నుంచి మంచి నటీనటులు వెలుగులో వస్తున్నారని అంగీకరించారు. సాధారణంగా లవ్ స్టోరీలు, రొమాంటిక్ కామెడీ చిత్రాలు తనకు నచ్చవని, తన దృష్టంతా యాక్షన్, ఫైట్లపైనే ఉంటుందని రాజమౌళి చెప్పారు. మాలీవుడ్ హిట్ మూవీ ప్రేమలును తెలుగులో రిలీజ్ చేస్తానని కార్తికేయ చెప్పగానే జస్ట్ ఓకే చెప్పానని, కానీ పెద్దగా ఇంట్రెస్ట్ చూపించలేదని చెప్పారు. ఇక ఇంట్రెస్ట్ లేకుండానే సినిమా చూసేందుకు థియేటర్ కు వెళ్లానని తెలిపారు.అయితే సినిమాకు వెళ్లాక తొలి 15 నిమిషాల తర్వాత నుంచి చివరి వరకు కూడా మూవీ చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉన్నానని చెప్పారు. ఇది కచ్చితంగా థియేటర్లలోనే చూడాల్సిన చిత్రమని, మొబైల్ లో చూస్తే ఆనందించలేమని తెలిపారు. అయితే ఆ నవ్వుల క్రెడిట్ అంతా ఆదిత్య హాసన్ దేనని చెప్పారు. తెలుగు వెర్షన్ లో ఆదిత్య డైలాగులు అద్భుతంగా రాశారని ప్రశంసించారు. ప్రతి పాత్రను మేకర్స్ అద్భుతంగా డిజైన్ చేశారని కొనియాడారు. స్లేన్, మ్యాథ్యూ థామస్, మమిత బైజు సహా ప్రధాన పాత్రల్లో నటించిన వారందరిపై ప్రశంసలు కురిపించారు. ఒక మంచి మూవీని భాషతో సంబంధం లేకుండా టాలీవుడ్ ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి రుజువైందని గుర్తుచేశారు. ఇప్పటికే మాలీవుడ్ కు చెందిన అనేక మంది డైరెక్టర్లు మంచి పేరు సంపాదించారని, మీరు కూడా అదే కొనసాగిస్తున్నారని గిరీష్ ఏడీని జక్కన్న ప్రశంసించారు.




# కొత్తగా పెళ్లైన జంట వాస్తు శాస్త్రం ప్రకారం తమ బెడ్ రూమ్ సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు.



భారతీయ సాంప్రదాయాలలో, వివాహం అనేది రెండు విషయాలపై ఆధారపడి జరుగుతుంది ఒకటి ప్రేమ వివాహం అయితే , రెండవది పెద్దలు కుదిర్చిన పెళ్లి. వివాహం యొక్క రూపాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, వాస్తవిక కోణంలో వివాహం తర్వాత ఒక అత్యంత వ్యవస్థీకృత జీవనశైలి కోసం స్థిరపడవలసి ఉంటుంది . బాధ్యతాయుతమైన జంటగా ఒకరి మీద ఒకరు ఆధారపడి జీవితాన్ని నడపవలసి ఉంటుంది. ఇది మరింత ధృడమైన జీవనమార్గానికి దారితీస్తుంది. కావున ఈ జీవిత గమనాన్ని ప్రారంభించుటకు ముందు వీరిలో కనీసం ఒకరు తమ చుట్టూ ఉన్న వస్తువుల సర్ధుబాటుపై దృష్టిని కేంద్రీకరించాలి. ముఖ్యంగా వాస్తు రూపేణ చేసే సర్ధుబాటు వలన జీవితగమనం మరింత సాఫీగా సాగుతుంది అని పెద్దలు సలహా ఇస్తుంటారు. లజీబబీబీ భారతీయ గృహాల గురించి మాట్లాడితే, ఇంటి మొదటి మెట్టునుండి మొదలు పెట్టి అన్నిటా వాస్తు ప్రకారం అనుకూల శక్తి వరించునట్లు చేయడం ఆనవాయితీ. తద్వారా గృహంనందు శాంతిని నెలకొల్పి, ప్రతికూల ప్రభావాలకు దూరంగా ఉండవచ్చని, తద్వారా ఆర్ధిక స్వావలంబనతో, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లుతారని వాస్తు శాస్త్రం చెబుతుంది. ఈ వాస్తుని అనుసరించి తమ బెడ్ రూమ్ ని రూపుదిద్దుకున్న మరియు సర్ధుకున్న జంట పది కాలలపాటు సుఖసంతోషాలతో ఉండగలరని వాస్తుశాస్త్రం చెబుతుంది. కాబట్టి, విలాసవంతమైన జీవితాన్ని ప్రారంభించడానికి కొత్త జంటలు వారి ఇంటిలో అమలు చేయగల వాస్తు శాస్త్ర చిట్కాల గురించి తెలుసుకోవడానికి ఈ వ్యాసాన్ని చదవండి. 1. బెడ్ రూమ్ పరిమాణం 1. బెడ్ రూమ్ పరిమాణం చేతి యొక్క ఐదు వేళ్లు అన్ని పరిమాణాల్లో ఒకే విధంగా ఉండకూడదు, ఇదే విధంగా ఇల్లు యొక్క అన్ని గదుల సైజు సమానంగా ఉంటుందని కూడా చెప్పలేము. అటువంటి పరిస్థితిలో, ఏ గదిని ఎవరు ఆక్రమించాలనే దాని గురించి ప్రశ్నలు కూడా పెద్దగా ఉండవు. ఆదర్శవంతంగా, ఇంటిలో అతిపెద్ద గదిని కుటుంబ పెద్దకి కేటాయించాలి. వాస్తు నిర్మాణాత్మకంగా కట్టబడిన ఇంటిలో, ఇంటి పెద్దకు సంబందించిన గది ఇంటి యొక్క నైరుతి మూలలో ఉండాలి. ఇంటి మధ్యలో ఉండే మాస్టర్ బెడ్ రూమ్ కోసం ఎట్టి పరిస్తితుల్లో వెళ్లరాదు. 2. బెడ్ ప్లేస్ 2. బెడ్ ప్లేస్ ఇంటి యొక్క నైరుతి మూలలో అతిపెద్ద గదిని కలిగి ఉండడం ఎల్లప్పుడూ సాధ్యపడదు. అలాంటి పరిస్థితిలో, ఇంటిలోనే అతి పెద్ద గదిని ఎంపిక చేసుకుని ఆ గదిలో దక్షిణానికి లేదా పశ్చిమ గోడకు బెడ్ ఉండేలా ఎంపిక చేసుకోవాలి. గదిలో నిద్రిస్తున్న జంట తలభాగం దక్షిణంగా లేదా పశ్చిమనీగా ఉండేలా మరియు కాళ్ళ భాగం ఉత్తరనీ లేదా తూర్పువైపు వచ్చేలా బెడ్ ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. మరియు గదిలో ఏమూలకి బెడ్ ని ఆపాదించవద్దు. అది సరైనది కాదు. 3. బాత్రూమ్ ప్లేస్ 3. బాత్రూమ్ ప్లేస్ బాత్రూమ్ ఉత్తరం లేదా పశ్చిమం వైపున ఉండాలి. ఒక వేళ గది మార్చినా లేక స్నానపు తొట్టి దిక్కుని మారుస్తున్నా మీరు కేటాయింపులు చేయవలసి వస్తే, అది అదే దిశలో జరుగుతుందని నిర్ధారించుకోండి. బాత్రూమ్ నేరుగా మంచానికి ఎదురుగా ఉండరాదు, అది అనేక ప్రతికూల ప్రభావాలను తెస్తుంది. మరియు బాత్రూం తలుపు ఎల్లప్పుడూ మూసివేయబడి ఉండాలి. 4. బెడ్రూం ఎంపిక చేసుకొనడం 4. బెడ్రూం ఎంపిక చేసుకొనడం దక్షిణం దిక్కున కాకుండా , మాస్టర్ బెడ్ రూమ్ కి ఏ ఇతరదిక్కుకైనా తలుపు ఉండేలా ఎంచుకోవాలి. తూర్పు లేదా ఉత్తరం గోడలు ప్రత్యేకంగా కిటికీలకు సరిపోతాయి. వాస్తుప్రకారం బాత్రూమ్ కి ఒకే తలుపు ఉండేలా చూసుకోవాలి. రెండు తలుపులు ఉండేలా తీసుకోరాదు. దీనికారణంగా ఒకే తలుపు తెరుచుకోవడం, మూయడం జరుగుతుంది తద్వారా శబ్ధాలకు తావుండదు. వివాహిత జంటలు మాత్రమే మాస్టర్ బెడ్ రూమ్ లో ఉండటం మంచిది. మాస్టర్ బెడ్రూంకి భారీ కర్టెన్లు ఉంచరాదు. 5. గాడ్జెట్లకు తావివ్వకండి ఈ ప్రొడక్ట్ తో 4 వారాల్లో 25ఎణ ల బరువు తగ్గండి.

# ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న మొదటి భారత క్రికెటర్ ఎవరో తెలుసా?




క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2024 సీజన్ మార్చి 22 నుంచి ఆరంభం కానుంది. తొలి మ్యాచ్‌లో చెపాక్ వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి.ఇక క్యాష్ రిచ్ లీగ్ కోసం అన్ని ఫ్రాంచైజీల ఆటగాళ్లు ఒకొక్కరిగా జట్టుతో కలుస్తున్నారు. 17వ సీజన్ కోసం ఆటగాళ్లు తమ ప్రీ ట్రైనింగ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు.కాగా ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడికి ఆరెంజ్ క్యాప్‌ను బహుకరించడం అనావాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే ఈ క్యాప్‌తో పాటు ప్రైజ్ మనీని కూడా అందజేస్తారు. అయితే ఈ ధనాధన్ లీగ్‌లో ఆరెంజ్ క్యాప్‌ను అందుకున్న తొలి భారత క్రికెటర్ ఎవరో తెలుసా? మీరు ఆలోచించండి? మీకు సమాధానం తెలియకపోతే మేమే చెప్పేస్తాం.ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్న మొట్టి మొదటి భారత ఆటగాడు ఎవరో కాదు టీమిండియా క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ సారథి సచిన్ టెండూల్కర్. 2010 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున సచిన్ ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. ఆ సీజన్‌లో మాస్టర్ బ్లాస్టర్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. 618 పరుగులతో లీగ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు.దీంతో అతడికి ఆరెంజ్ క్యాప్ దక్కింది. ఇక సచిన్ తర్వాత ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్న రెండో ఇండియన్ రాబిన్ ఉతప్ప. 2014 సీజన్‌లో కోల్‌కతాకు ప్రాతినిధ్యం వహించిన ఉతప్ప.. 660 పరుగులతో ఆరెంజ్‌క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. మరి ఈసారి ఎవరు ఆరెంజ్‌క్యాప్‌ను గెలుచుకుంటారో వేచి చూడాలి.

## తొలిసారి ఐపీఎల్ ఆడనున్న ఏడుగురు.. లిస్టులో భారత్ నుంచి ఒకరు.. ధర తెలిస్తే మైండ్ బ్లాంకే..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) కొత్త ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభమవుతుంది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో జరిగే ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.ఈ మ్యాచ్‌తో ఐపీఎల్ 2024 ప్రారంభం కానుంది.ప్రపంచంలోనే రిచ్ క్రికెట్ టోర్నమెంట్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ 2024) సీజన్ 17 ప్రారంభం కావడానికి కేవలం మరో వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఈ ఐపీఎల్ ద్వారా కొంతమంది స్టార్ ప్లేయర్లు వరల్డ్ రిచెస్ట్ లీగ్‌లో అరంగేట్రం చేయనున్నారు. ఐపీఎల్‌లో తొలిసారిగా బరిలోకి దిగనున్న ఆటగాళ్ల జాబితాలో ఎవరున్నారో ఇప్పుడు చూద్దాం..షామర్ జోసెఫ్: ఈ ఐపీఎల్ వేలంలో వెస్టిండీస్ పేసర్ షమర్ జోసెఫ్ రూ.20 లక్షల బేస్ ధరతో కనిపించాడు. అయితే అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు దూరమైన ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ స్థానంలో షామర్ జోసెఫ్ ఊఊ జట్టుకు ఎంపికయ్యాడు. దీని ప్రకారం, అతను ఈసారి తన మొదటి ఐపిఎల్ మ్యాచ్ ఆడాలని భావిస్తున్నారు.సమీర్ రిజ్వీ: ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ ఆటగాడు సమీర్ రిజ్వీ రూ.20 లక్షల బేస్ ధరతో వేలంలో కనిపించాడు. చాలా ఫ్రాంచైజీలు యువ తుఫాన్ బ్యాటర్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపాయి.

# గుట్కా దందాతో అక్రమ సంపాదన

## మహారాష్ట్ర నుంచి చాటుగా తరలింపు

నిజామాబాద్,మార్చి13(: ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ గుట్కా వ్యాపారాన్ని కొందరు రాజకీయ నేతల అండతో గుట్టుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో గుట్కా వ్యాపారాన్ని నేతల అండదండలతో జరిగేదని, అయితే పోలీసు శాఖ సీరియస్‌గా ఉండడం వల్ల గుట్కా వ్యాపారంపై దాడులు చేసింది. ఈ దాడుల్లో లక్షల రూపాయల గుట్కాను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. మహారాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో ఇక్కడి వారికి పాన్, గుట్కా బాగా అలవాటు. అందుకే పక్కనున్న మహారాష్ట్ర నుంచి గుట్కా ప్యాకెట్లు గుట్టుచప్పుడు కాకుండా అమ్మేవారు. గుట్కాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని గుట్కా వ్యాపారంపై నిఘాపెట్టి ఖచ్చితమైన సమాచారంతో దాడులు చేపట్టింది. అయితే మహారాష్ట్ర నుంచి తీసుకుని వచ్చి ఇక్కడ అమ్మకాలు సాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకుని దానిని రవాణ చేస్తున్న వారిని అదుపులోకి చేసుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నా, వ్యాపారాలు ఆగడం లేదు. దీంతో గతంలో ఈ వ్యాపారం చేసిన వారు మానివేయడం తో దీనిని తిరిగి మరి కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో తయారవుతున్న వివిధ రకాల గుట్కాను అక్రమ మార్గాన రవాణ చేస్తున్నారని సమాచారం. పోలీసుల కళ్లుకప్పి కొందరు అక్రమార్కులు ఈ వ్యాపారాలను సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రహస్య ప్రదేశాల్లో నిలువ చేసి చిల్లర వర్తకులకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఇ టీవల భారీ ఎ త్తున గుట్కా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులను ముందు పెట్టి ఓ నేత వెనుక ఉండి చక్రం తిప్పుతూ ఈ వ్యాపారం జరిపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే గుట్కాను రవాణ చేసిన సమయంలో పట్టుపడ్డ వారు మాత్రం అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టడడం లేదని తెలుస్తోంది.

# మందుబాబుల ఆగడాలు

## పట్టించుకోని పోలీసులు

నాగర్‌కర్నూల్,మార్చి13: జిల్లా కేంద్రంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. ఇక్కడ తాగుబోతుల అడ్డాగా మారిపోయింది. విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ బహిరంగ మద్యపానంతో ప్రజలు ఇక్కట్లు పాలవుతున్నారు. చీకటి పడితే చాలు మందుబాబులు వాలిపోతుంటారు. తాగిన సీసాలను రోడ్లపై పగులకొట్టి పైశాచిక ఆనందం పొందుతారు. ఫలితంగా ఉదయం సాయంత్రం నడక కోసం వచ్చే వారు స్థానిక కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ దారిలో నిత్యం స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట మద్యం సేవిస్తూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఆకాశ్ డిగ్రీ కళాశాల పక్కన గల పాడుబడ్డ బంగ్లా, రామ్‌నగర్‌కాలనీలోని చెరువుగట్టు, రవితేజ కాలేజ్ ప్రాంగణం, లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ వెనక సైడ్, అయ్యప్ప దేవాలయం, పరిసరాలు, శ్రీపురం రోడ్డులోని నాగనూలు చెరువుగట్టు, నాగనూలు రోడ్డులోని దర్గా పరిసర ప్రాంతాలు మందుబాబులకు అతి ముఖ్యమైన అడ్డాలుగా మారిపోయాయి. తాగిన మైకంలో మాటామాటా పెరిగి చిన్నచిన్న కారణాలతోనే కొట్టుకున్న ఘటనలు ఉన్నాయి.పోలీసులు నిత్యం పట్టణంలోని నిర్మానుష్య ప్రదేశాలను గమనిస్తూ పెట్రోలింగ్ చేస్తే ఫలితం ఉంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నగరం నడిబొడ్డున ఇంత బహిరంగంగా బహిరంగ మద్యపానం జరుగుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. మందుబాబులపై కొరడా ఝుళిపించాలని కోరుతున్నారు.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## బెంబేలెత్తుతున్న జనం

కామారెడ్డి,మార్చి13: రోజు రోజుకు ఎండలు ముదిరి పోతున్నాయి. ప్రచంఢ భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. గత వారం రోజులనుంచి జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మార్చి నెలలోనే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే మే నెలలో ఇంకెలా ఉంటాయో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక తప్పని సరి పరిస్థితుల్లో బయటికి వచ్చిన వారు మాత్రం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. గతవారం రోజుల నుంచి వేడి గాలులు విపరీతంగా వీస్తున్నాయి. నానాటికి పెరుగు తున్న ఎండలతో జిల్లాలోని ప్రజలు విలవిలలాడుతున్నారు. పనులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే ప్రభావం చూపిస్తున్న ఎండ సాయంత్రం 6 గంటలు దాటినా వేడి తీవ్రత తగ్గక పోవడటంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. గొడుగులు, హెల్మెట్లు పెట్టుకున్నా వేడినుంచి తప్పించుకోలేక పోతున్నారు. ఇక భవన నిర్మాణరంగ కూలీలతో పాటు పలు పనులు చేసే కార్మికులు ఎండ ప్రభావంతో సాయంత్రం వరకు డీలా పడి పోతున్నారు. దీంతో కొబ్బరి బోండాలు, చెరుకు రసాలు, పుచ్చకాయలకు డిమాండు పెరిగి పోయింది. ఇక జనాలతో కిటకిట లాడుతున్నాయి. పట్టణంలో చిరు వ్యాపారులు సైతం వేడినుంచి రక్షణ పొందడానికి తమ తోపుడుబండ్లను చెట్ల నీడకు తీసుకుపోయి సేదతీరుతున్నారు.

# అసంపూర్తిగా అనంతగిరి కాలువ పనులు

## త్వరగా పనులు పూర్తి చేయాలని వినతి

సిద్దిపేట,మార్చి13( అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి బెజ్జంకి మండలానికి వెళ్లే కాలువ పనులు గడువులోగా పనులు పూర్తయ్యేలా కనిపించడం లేదు. బెజ్జంకి మండలంలో 15 కిలోమీటర్ల మేర చేపట్టిన కాలువ నిర్మాణ పనులు 75 శాతం ఇప్పటికే పూర్తయ్యాయి. అనుకున్న గడువు లోపు కాలువ నిర్మాణ పనులు పూర్తయి పూర్తయితే మండలంలోని15వేలఎకరాలుగోదావరిజలాలతో తడిసే అవకాశముంటు ంది. రైతులు కాల్వ పనులు ఎప్పుడు పూర్తవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు. అనంతగిరి (అన్నపూర్ణ) ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను మెట్ట ప్రాంతమైన బెజ్జంకి మండలానికి తరలించేందుకు కాలువ నిర్మాణ పనులు కొనసాగుతు న్నాయి.

# సమ్మర్‌లో హీట్ పెంచనున్న ఎండలు

హైదరాబాద్,మార్చి13: ఈ యేడు వేసవి ఎండలు విపరీతంగానే ఉంటాయని అంటున్నారు. వేసవి ఎండ, ఉక్కపోతతో జనం అల్లాడడం ఖాయమని తాజా ఎండలు చెబుతున్నాయి. ఏటా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం భారీగా ఉంటుంది. అన్ని వర్గాల ప్రజలు వేసవి ఉపశమనం కోసం అనేక రకాల గృహోపకరాలను వినియోగిస్తుంటారు. ఈ నేపధ్యం లో విద్యుత్ చార్జీల భారీగానే ఉండనుంది. తాజా అంచనాల ప్రకారం కనీసం 10శాతం ఛార్జీలు ఒక్కో ఇంటిపై పడనున్నాయి. దారిద్య్ర రేఖకు దిగువనున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. వ్యవసాయ రంగానికి 24గంటలు ఉచితంగా విద్యుత్‌ను అందజేస్తున్నారు. ఒక్కో కుటుంబం ప్రస్తుతం సగటున ప్రతి ఇంటికి రూ.300ల నుంచి రూ.3వేల వరకు విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందించడంతో విద్యుత్ శాఖపై భారం పడుతోంది. ఇది గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఉన్నదే. కానీ ఇవన్నీ మరచిపోయిన మాజీ సిఎం కెసిఆర్ కరీంనగర్ వేదికగా తన వైఫల్యాన్ని కప్పిపుచ్చి కాంగ్రెస్‌పై దాడి చేశారు. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపైనా చిన్నతనంగా మాట్లాడారు. తనదంతా బ్రహ్మాండమైన పాలన అని, కాంగ్రెస్ దివాళా తీసిన పాలన అన్న చందంగా విమర్శలకు దిగారు. అయితే డిమాండ్ పెరగడంతో అనేక చోట్ల నీరు అందక పంటలు ఎండిన ఘటనలు నాడూ ఉన్నాయి. చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నించిన ఘటనలు అనేకం. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాల్లో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపించింది. ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన సమస్య కాదు. గత పదేళ్లలోనూ ఇదే సమస్య కొనసాగింది. విద్యుత్ కోతలను విధిస్తుండడంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని కెసిఆర్ హయాంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డెక్కారు. కానీ ఈ వార్తలను అణచివేశారు. తొక్కిపెట్టారు. ఇప్పుడేమో ఎక్కడ చిన్నవార్త జరిగినా బిఆర్‌ఎస్ బాకా మీడియా దానిని కొండంతలు చేసిచూపుతోంది. వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరాలకు సైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని నాటి బిఆర్‌ఎస్ అధికార పార్టీ ప్రతినిధులు,గొప్పలు చెప్పుకు న్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఎన్నోసార్లు కాంగ్రెస్ నేతలు సబ్‌స్టేషన్లకు వెళ్లి ధర్నాలు చేశారు. కానీ కెసిఆర్ కరీంనగర్‌లో తన పాలన కాలం నాటి వైఫల్యాలను మరచిపోయి విమర్శలు చేసి రాజకీయ చేశారు.

## పంటచేలకు నీరు అందక ఆందోళన
## నాటి కరెంట్ వైఫల్యాలను పక్కన పెట్టిన కెసిఆర్
## అదేపనిగా విమర్శలు చేసి అభాసుపాలు

జిల్లాలలో విచ్చలవిడిగా అప్రకటిత కరెంట్ కోతలను విధించిన విషయం మరచిపోలేం. విద్యుత్ శాఖధికారులు కోతలు విధిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందు లకు గురి చేసారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్పలేదని రైతులు మండిపడ్డారు. విద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవగాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలోని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏకంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా బయటకు పొక్కకుండా నాటి కెసిఆర్ సర్కార్ నానా తంటాలు పడింది. ఇప్పుడేమో మూడు నెలలకే విద్యుత్ లేదు..నీళ్లు రావు అంటూ కెసిఆర్ గగ్గోలు పెట్టారు. ఆనాడు సంబంధిత విద్యుత్ శాఖధికారుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడ్డ ఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రాలేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికంగా పడటంతో మరమ్మతులు అవుతు న్నాయని గతంలో సెలవిచ్చారు. దీనిని నాటి సిఎం కెసిఆర్ సమర్థించారు. రెప్పపాటు కరెంట్ పోలేదని ఇప్పుడేమో మేకపోతు గాంభీర్యం ప్రకటించారు. బిఆర్‌ఎస్ పాలనలో విద్యుత్‌శాఖ అధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరి యానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయ డంతో ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొన్నారు. అయితే పాలకులుగా ఎవురున్నా వేసవి, వర్షకాలం వచ్చాయంటే చాలు విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ ఇష్టారాజ్యంగా కోతలు విధిస్తున్నారని ప్రజల నుంచి విమర్శ లు వస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు సమయం, సందర్భం లేకుండా పవర్‌ను కట్ చేయడంపై ప్రజలు అప్పుడూ, ఇప్పుడూ ఇబ్బందులు పడుతుం డటం గమనిం చవచ్చు. రాత్రి సమయంలోను ఇష్టానుసరంగా పవర్ కట్ చేయడం ఏమిటని పట్టణవాసులు ఆనాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని పశ్నించిన ఘటనలు అనేకం ఉన్నాయి. పట్టణ ప్రగతిలో భాగంగా మరమత్తులు చేపడుతున్నామని శాఖ అధికారులు, సిబ్బంది చెప్పుకొచ్చారు.

# ఎమ్మెల్యే పదవికీ రాజీనామా చేసిన మనోహల్ లాల్ ఖట్టర్

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ హర్యానా రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి పదవికి మనోహర్ లాల్ ఖట్టర్ మంగళవారం ఊహించని విధంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు ఖట్టర్ కర్నాల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. 2014 నుంచి ఆయన ఇదే స్థానం నుంచి గెలుపొ ందుతూ వస్తున్నారు. 2019లో కూడా ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొంది రాష్ట్ర సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన అనూహ్య నిర్ణయాలు తీసుకున్నారు. నిన్న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన ఖట్టర్.. నేడు ఎమ్మెల్యేగా కూడా రిజైన్ చేసేశారు. అయితే, బీజేపీ అధిష్ఠానం తనకు ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. కాగా, ఖట్టర్ రాజీనామాల వెనుక బలమైన కారణాలే ఉన్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. కర్నాల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఖట్టర్‌ను కమలం పార్టీ బరిలోకి దింపే యోచనలో ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందుకోసమే ఆయన సీఎం పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.



ముఖ్యమంత్రి పదవికి మనోహర్ లాల్ ఖట్టర్ ఊహించని విధంగా రాజీనామా చేయడంతో.. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అనివార్య మైంది. దీంతో సాయంత్రానికే హర్యానాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. స్వతంత్రుల మద్దతుతో రాష్ట్రంలో బీజేపీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ కొత్త శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ హర్యానా అధ్యక్షుడు నాయబ్ సింగ్ సైనీ ని బీజేపీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో మంగళవారం సాయంత్రం హర్యానా కొత్త ముఖ్యమంత్రిగా సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో సైనీ నేడు రాష్ట్ర అసెంబ్లీలో బలపరీక్షను కూడా నెగ్గి ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు.

# నిజాం నిరంకుశపాలనకు, పెత్తందారి వ్యవస్థకు, వెట్టిచాకిరిలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన గొప్ప విప్లవవీరుడు అనభేరి ప్రభాకర్ రావు

## -నేడు ఆయన 76వ వర్ధంతి

నిజాం నిరంకుశపాలనకు, పెత్తందారి వ్యవస్థకు, వెట్టిచాకిరిలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన గొప్ప విప్లవవీరుడు మన అనభేరి ప్రభాకర్ రావు,కొందరి చావు చరిత్రకు ప్రాణం పోస్తది... త్యాగానికి చిరునామగా నిలుస్తది. స్ఫూర్తిగా నిలిచి గుండే గుండేను తట్టిలేపి ఉద్యమాలకు ఊపిరిపోస్తది. ఎదురు తిరగడం.. తుపాకీ గొట్టానికి ఎదురేగడం.. రొమ్ములు నిక్కబొడిచి దమ్ముంటే కాల్చురా..? అని గర్జించడం వీరులకు మాత్రమే సాధ్యమైతది. అనుభవించాడనికి అన్ని ఉన్న విద్య నేర్పిన విజా&జనంతో పేదలకోసం ... సాయుధ పోరాటం చేసి తొలి అమరుడైన అనభేరి ప్రభాకర్ రావు 76వ వర్ధంతి నేడు. 15 ఆగస్టు 1910 లో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలేపల్లి గ్రామంలో ఓ తిరుగుబాటు జెండా పుట్టింది. అణచివేయబడుతున్న జనం కోసం ఓ ఉద్యమ కెరటం ఉదయించింది. ఆ జెండే అనభేరి ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు ఇంటిపేరు అనభేరి.. చేసింది రణభేరి. వెంకటేశ్వర్ రావు దేశ్ ముఖ్ , రాధాబాయిల గారాల బిడ్డ అనభేరీ ప్రభాకర్ రావు. ఈయన భార్య పేరు సరళాదేవి. వీరికి నాలుగురు సంతానం. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన అనభేరి.. మచిలీపట్నం హిందూ హైస్కూల్ లో ప్రాథమిక విద్యను , హైదరాబాద్ చాదర్ ఘాట్‌లో హైస్కూల్ విద్యను , నిజాం కాలేజిలో ఇంటర్ పూర్తి చేసి బనారస్ లోని కాశీ విద్యపీఠ్ లో ఉన్నత విద్యనభ్యసించారు. పై చదువులకు బనారస్ వెళ్లొచ్చిన అనభేరి సక్కగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం బాటపట్టిండు.దొరల పేరు చెబితే ఆ రోజుల్లో ఊళ్లన్ని వణికిపోయేవి. కానీ అనభేరీ ప్రభాకర్ రావు దొర పేరు చెబితే మాత్రం చేతులెత్తి దండంపెట్టేవారు. ఇప్పటికి అనభేరి అంటే అదే ప్రేమ అదే గౌరవం. దొర అని పిలుచుకునే అనభేరి ప్రభాకర్ రావు ప్రజల మనిషి అయ్యిండు. నైజాం అరాచాకాలను ఎదురించే మొనగాడైండు. వెట్టిచాకీరి , బానిసత్వాలను తన ఇంట్లో నుంచే సంస్కరించిన ప్రభాకర్ రావు .. రైతులకు సుంఖం నుంచి విముక్తి కలిగించిండుసండెల పుట్టిన మంట గూట్లే ఉండనియ్యదంటరు. కడుపుల సల్ల కదలకుండ సుఖపడే ఇంట్ల పుట్టినా.. గుండెలో చదువు రగిలించిన స్వేచ్ఛ నినాదం అనభేరిని కుదురుగా ఉండనియ్యలేదు. సదువు పూర్తి చేసుకొని ఇంటికివచ్చిన అనభేరి కుటుంభాన్ని విడిచి నేరుగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం బాటపట్టిండు. అజా&జతంలోకి వెళ్లిన అనభేరి ఊరూరా దొరల గడీలపై దాడులు చేసి దస్తావేజులను దగ్ధం చేసిండు. విప్లవ కెరటమై నైజాం సర్కారును గజ్జుమనిపించాడు. అయితే 1948 మార్చి 14న ద్రోహులు అనభేరి కదిలికల గురించి నిజాం సైన్యానికి సమాచారం అందించడంతో.. రజాకార్లు , నిజాం సైన్యం భోజనం చేస్తున్న అనభేరి టీంపై కాల్పులకు దిగింది. కాల్పులను ప్రతిఘటిస్తూ హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లోకి వెళ్లింది. కానీ దురదృష్టం వెంటాడింది... అనభేరి ప్రభాకర్ రావు ఈ కాల్పుల్లో వీరమరణం పొందిండు. ప్రభాకర్ రావుతో పాటు మరో 12 మంది ఉద్యమకారులు చనిపోయారు.అనభేరి ప్రభాకర్ రావు మరణం రజాకార్లు.. నిజాం సైన్యానికి కొండంత సంతోషాన్నిచ్చింది. అనభేరి మరణం తరువాత ఆయన కోటును మరణసూచకంగా ఓ చెట్టుకు వేలాడదీసిన నిజాం సైన్యం షేర్ మరగయారే.. అంటూ నినాదాలు చేశారు.


# సీఏఏతో శాంతిభద్రతలు లోపిస్తాయి: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ: సీఏఏపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన వలసల కన్నా ఇప్పుడే ఎక్కువ వలసలు ఉంటాయన్నారు. దేశంలో శాంతిభద్రతలు లోపిస్తాయన్నారు. దీని వల్ల దోపిడీలు, దొంగతనాలు, రేప్‌లు జరుగుతాయన్నారు. పాక్, బంగ్లా, ఆఫ్ఘన్ దేశాలకు చెందిన మైనార్టీలకు పౌరసత్వం కల్పిస్తామని సీఏఏలో ఉందని, ఇది పేద దేశమని, మనం తలుపులు తెరిస్తే, అప్పుడు వాళ్లంతా ఎక్కడ సెటిల్ అవుతారని కేజ్రీ ప్రశ్నించారు. అందుకే స్వాతంత్ర్యం నాటి రోజుల కన్నా ఇప్పుడు ఎక్కువగా మైగ్రేషన్ ఉంటుందన్నారు. గడిచిన 75 ఏళ్లలో ఢిల్లీలో 63 ఫ్లైఓవర్లు నిర్మించారని, కానీ గత పదేళ్ల ఆప్ పాలనలో 31 ఫ్లైఓవర్లు నిర్మించామని ఆయన తెలిపారు.

# బీజేపీలోనే ఉన్నా.. పార్టీ కోసం పని చేస్తా: అనిల్ విజ్

చండీగఢ్: తాను బీజేపీలోనే ఉన్నానని హర్యానాకు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు అనిల్ విజ్ తెలిపారు. బీజేపీ భక్తుడినన్న ఆయన, పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. హర్యానా సీఎం మార్పు నేపథ్యంలో ఆ పదవి ఆశించిన అనిల్ విజ్ పార్టీ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త సీఎంగా నయాబ్ సైనీని ఎన్నుకోవడంతో బీజేపీ లెజిస్లేచర్ పార్టీ మీటింగ్ నుంచి అనిల్ విజ్ వాకౌట్ చేశారు. మీటింగ్‌లో ఏం జరిగిందని మీడియా ప్రశ్నించగా ఢిల్లీ నుంచి వచ్చిన నేతలు చెబుతారంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.కాగా, సీఎంగా నయాబ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా అనిల్ విజ్ హాజరుకాలేదు. అయితే ఒక రోజు తర్వాత ఆయన కొంత శాంతించారు. తాను ఇప్పటికీ బీజేపీలో ఉన్నానని స్పష్టం చేశారు. 'నేను బీజేపీ భక్తుడ్ని. పరిస్థితులు మారవచ్చు కానీ నేను పార్టీ కోసం పని చేస్తూనే ఉంటా' అని అన్నారు.మరోవైపు 2014లో హర్యానాలో సొంత బలంతో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పదవి రేస్‌లో అనిల్ విజ్ ఉన్నారు. అయితే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన మనోహర్ లాల్ ఖట్టర్‌ను సీఎంగా బీజేపీ అధిష్టానం ఎంపిక చేసింది. దీంతో అనిల్ విజ్ నాడు కూడా పార్టీ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



# 'నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు.. బీఆర్‌ఎస్‌లోనే ఉన్నా'




హైదరాబాద్: గత రెండు రోజులుగా బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ మారబోతున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఆయన బీఆర్‌ఎస్ పార్టీ మారి బీజేపీలో చేరుతున్నారని చర్చ జరిగింది.ఆయన పార్టీ మార్పుపై వరంగల్‌లో ఈరోజు హైడ్రామా కొనసాగింది. ఏకంగా ఆయన్ను బీజేపీలో చేరకుండా బీఆర్‌ఎస్ నాయకులే కిడ్నాప్ చేశారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరూరి.. బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్‌నేత ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి హైదరాబాద్ వచ్చి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మీడయాతో మాట్లాడారు. 'బీఆర్‌ఎస్‌లోనే కోనసాగుతున్నా. అమిత్ షాను కలవలేదు.. కానీ, బీజేపీ నాయకులను మాత్రమే కలిశాను. మా పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారు. నన్ను బీఆర్‌ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు. మా పార్టీ నేతలు నన్ను కిడ్నాప్ ఎందుకు చేస్తారు?' అని ఆరూరి స్పష్టత ఇచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757